క్లుప్తంగా

నిబంధనల మేరకు పనులు చేయాలి



ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు

అంబాజీపేట: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు ప్రభుత్వ నిబంధనల మేరకు చేయాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వర రావు అన్నారు. మాచవరం శివాలయం రోడ్డులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధ వారం ఆయన పరిశీలించారు. ఎంపీపీ మాట్లా డుతూ రోజుకు కనీస వేతనం వచ్చేలా ప్రతి కూలీ పని చేసుకోవాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నేతల నాగ రాజు, కముజువారిలంక సర్పంచ్ సరస్వతుల సుబ్రహ్మణ్య ప్రసాద్, వాసంశెట్టి పెదబాబు, వాసంశెట్టి వెంకటశెట్టి తదితరులు ఉన్నారు.

చిన్నారికి నగదు సాయం



మాచవరంలో సాత్విన్‌కు నగదును అందిస్తున్న ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ సంస్థ సభ్యులు

అంబాజీపేట: రెండు కాళ్లకు సర్జరీ జరిగిన అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న ఓ చిన్నా రికి ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ సంస్థ బుధవారం నగదు సాయాన్ని అందించింది. సంస్థ సభ్యులు బూసి రాంబాబు, నాగాబత్తుల జాను, రాము ముద్దుడ్డి, పులిదిండి రాజేష్, కోట రామ్‌కుమా ర్‌ల ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.5 వేల నగదును అంబాజీపేట మార్కెట్ కమిటీ సభ్యులు కడలి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా మాచవరం శివారు పోతాయిలంకకు చెందిన ఆరేళ్ల ఈతకోట సాత్విన్‌కు అందజేశారు.

ప్రథమ పాలకుడు చక్రవర్తి



అంబాజీపేటలో శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అంబాజీపేట: భారతదేశానిన పరిపాలించిన ప్రథమాంధ్ర పాలకుడు శాలివాహన చక్రవర్తి అని అప్పటి నుంచే శాలివాహన శకం ఏర్పడిం దని ఆదుర్తి నారాయణమూర్తి అన్నారు. అం బాజీపేట శివారు కుమ్మరిపాలెం రామాయలం వద్ద సీతారామ శాలివాహన సంఘం ఆధ్వర్యం లో శాలివాహన చక్రవర్తి జయంతిని బుధ వారం ఘనంగా నిర్వహించారు. చక్రవర్తి చిత్ర పటానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మణిపాల నాగరాజు, దొడ్డిపట్ల ఉదయ నారా యణమూర్తి, వెంకటేశ్వరరావు, వెల్ల నాగేశ్వర రావు, ఆదుర్తి శ్రీరామచంద్రమూర్తి, తదిత రులు పాల్గొన్నారు.

భక్తుల దాహార్తి తీర్చిన చలివేంద్రాలు

ఆలమూరు: చింతలూరులో వేంచేసిన నూకాం బిక అమ్మవారి తీర్థోత్సవాలను పురస్కరిం చుకుని ఉగాది పర్వదినాన బుధవారం దాతలు విరివిగా చలివేంద్రాలను ఏర్పాటు చేసి భక్తుల దాహార్తిని తీర్చారు. స్థానిక వేంకటే శ్వరస్వామి ఆలయం వద్ద గోశాల–గోపరంధా మం, కొత్తూరు సెంటర్‌లో కలవచర్ల యూత్, చింతలూరులో గౌడ యూత్, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేం ద్రాల్లో మజ్జిగ, బెల్లపు పానకం, మంచినీటిని అందించడంతో పాటు పులిహోర పొట్లాలను పంపిణీ చేశారు. అలాగే సంధిపూడికి చెందిన కోదండరామ సేవా సమితి, పినపళ్లలో శెట్టిబ లిజ యూత్ ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. వేసవిలో చల్లని పానీయాలు అందిం చి దాహార్తిని తీర్చిన దాతలను భక్తులను అభి నందించారు.

చిన్నారులకు అన్నసమారాధన

అంబాజీపేట: కోనసీమ రామ్‌చరణ్ యువశక్తి ఇన్‌చార్జి మంచాల నోకేష్ ఆధ్వర్యంలో నిరు పేద చిన్నారులకు అన్నసమారాధన కార్యక్ర మాన్ని బుధవారం నిర్వహించారు. రామ్‌చ రణ్ పుట్టిన రోజును పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమం లో రామ్‌చరణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులను ఆదుకోవాలి

మలికిపురం: కల్లు గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోనసీమ గీత కార్మిక సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కామన చంద్రరావు, కడలి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. బుధవారం మలికిపురంలో విలేకరులతో వారు మాట్లాడారు. అకాల వర్షాలకు గీతకు అంత రాయం ఏర్పడిందన్నారు. వర్షాలకు చెట్టు ఎక్కి గీత గీయడం సాధ్యం కాదని, అంతేకాక వర్షాల సమయంలో గీత చేయడం కుదరక గీత చెట్టు గెలలు ముదురుపోయి కార్మికులు చాలా నష్టపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వం గీత కార్మికులను ఏదో ఒక విధంగా ఆదుకో వాలని వారు కోరారు.

వేడుకలు శోభాయమానం

- ఉగాది రోజున కిటకిటలాడిన ఆలయాలు
- వార్షిక ఫలాలు వివరించిన పండితులు
- అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు



చింతలూరులో ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి ఆశీర్వచనాలు అందిస్తున్న వేద పండితులు



అప్పనపల్లిలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టిబాబు దంపతులు



కత్తిమండలో ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావుకు ఉగాది పచ్చడి తినిపిస్తున్న ఆదిత్యకుమార్



అంతర్వేదిలో ఎమ్మెల్యే రాపాక చేతుల మీదుగా సత్కారం అందుకున్న అర్చకులు, వేదపండితులు



పి.గన్నవరంలోని తన నివాసం వద్ద పూజలు చేస్తున్న జెడ్పీ చైర్మన్ విప్పర్తి



వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన పంచాంగ పఠనం



అప్పనపల్లిలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

ఆలమూరు: మండలంలోని చింతలూరులో వేంచే సిన నూకాంబిక అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తడంతో ఆలయ ప్రాంగణంలోని క్యూలు కిక్కి రిసిపోయాయి. ఉగాది పర్వదినాన్ని పురస్కరిం చుకుని భక్తులతో పాటు వివిధ రాజకీయ పార్టీలు, అధికారులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేయడంతో తీర్థంలో సం దడి నెలకొంది. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, సర్పంచ్ మార్గని కరుణ, వైస్ ఎంపీపీ నేలపూడి రత్నకుమారి ఆధ్వర్యాన ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డిని పార్టీ శ్రేణులు భారీ బాణాసంచా పేలుళ్లు, సన్నాయి, బ్యాండు, తీన్‌మార్ వాయిద్యాల మధ్య ఆలయానికి తోడ్కొనివచ్చారు. ఆలయ చైర్మన్ నూకపెయ్యి శ్రీనివాసు, ఈఓ ఉండవల్లి వీర్రాజు ఆధ్వర్యాన ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీశోభకృత్ నామ సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఆలయ ఆవరణలో ప్రముఖ వేద పండితులు నిర్వ హించిన పంచాగం శ్రవణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తుల తాకిడి విపరీతంగా పెరగడం తో ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు రావులపాలెం సీఐ ఎస్.రజనీకుమార్, ఎస్సై ఎస్.శివప్రసాద్ నేతృ త్వంలో పోలీసులు శ్రమించారు. అలాగే కొత్తపేట డీఎస్పీ కేవీ రమణ, ట్రాన్స్‌కో మండపేట ఏడీఈ జి.తిరుమలరావు తదితరులు అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కిటకిటలాడిన దేవాలయాలు

అంబాజీపేట: తెలుగు వారికి ప్రీతికరమైన ఉగాదిని బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం నుంచి పలు దేవాలయాలు కిటకిటలాడాయి. మహి ళలు తమ ఆరాధ్య దైవమైన గ్రామ దేవతలను దర్శిం చుకుని చలివిడి పానకాలు సమర్పించుకున్నారు. మాచవరంలోని ఇటికాలమ్మ, మహాలక్ష్మమ్మ ఆల యాలతో పాటు కొర్లపాటివారిపాలెంలో ఉన్న కనక దుర్గమ్మ, వనువులమ్మ ఆలయాలు భక్తులతో కిటకిట లాడాయి. పలు చోట్ల పంచాంగ పఠనాలు నిర్వహిం చారు. ఆలయాల్లో ఉగాది పచ్చడిని పంచారు.

కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలి: జెడ్పీ చైర్మన్ విప్పర్తి

పి.గన్నవరం: కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెం దాలని జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు ఆకాంక్షించారు. పి.గన్నవరంలోని విప్పర్తి నివాసం వద్ద బుధవారం ఉగాది వేడుకలను నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణం జరిగింది. పంచాంగ కర్తలను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విప్పర్తికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీలు, జెడ్పీ టీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో ఉగాది వేడుకలు

మలికిపురం: ఉగాది వేడుకలను మండలంలోని కత్తిమండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పంచాంగ పఠనం నిర్వహించారు. జిల్లా వైఎస్సార్ సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్యకుమార్ ఉగాది పచ్చడిని ఎమ్మెల్యే రాపాకకు తినిపించారు. ఎమ్మెల్యే రాపాక ఉగాది పచ్చడిని కార్యకర్తలకు పంచారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంతర్వేదిలో..

సఖినేటిపల్లి: శోభాకృత్ పేరుకు తగ్గట్టుగా శోభాకృత్ నామ సంవత్సరం శుభసూచకమని, దేశ, రాష్ట్ర ప్రజ లకు శుభాలు కలుగుతాయని అంతర్వేది దేవస్థానం అర్చకులు, వేదపండితులు పేర్కొన్నారు. బుధ వారం అంతర్వేది ఆలయంలో లక్ష్మీనృసింహుని సన్ని ధిలో ఉగాది పురస్కరించుకుని పంచాంగం పఠనాన్ని ప్రధాన అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్, స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు, వేద పండితుడు చింతా వేంకటశాస్త్రి, అర్చకుడు సుద ర్శనం రమేష్ నిర్వహించారు. పాడిపంటలతో ప్రజలు సుభిక్షంగా ఉంటారన్నారు. పంచాంగ పఠనం అనంతరం తొలి పంచాగాన్ని ఆలయ అసి స్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణకు వారు అంద జేశారు. ఆలయంలో ఎమ్మెల్యే రాపాక స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. గౌరీశంకర్ సంగీత నృత్య కళా అకాడమీ చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఆలయ అర్చకులు, వేదపం డితులను ఎమ్మెల్యే రాపాక ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉగాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి: ఎమ్మెల్యే చిట్టిబాబు

మామిడికుదురు: శోభకృత నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఆకాంక్షించారు. ఉగాదిని పురస్కరించుకుని బుధవారం అప్పనపల్లి బాల బాలాజీ దేవస్థానంలో జరిగిన పంచాంగ పఠనం లో ఆయన పాల్గొన్నారు. పంచాంగ పఠనం అనం తరం భక్తులకు విసనకర్రలు, పంచాంగాలు అంద జేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కూచి పూడి నృత్యం భక్తులను విశేషంగా అలరించింది. వేద పండితులను ఎమ్మెల్యే చిట్టిబాబు, లక్ష్మి దంప తులు సత్కరించారు. ఆలయ చైర్మన్ చిట్టూరి రామ కృష్ణ, ఈఓ ఎంకేటీ నాగవరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్టీలు, స్థానిక సర్పంచ్ గెద్దం మంగాలక్ష్మి, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

ఘనంగా పంచాంగ పఠనం

ఆత్రేయపురం: శోభకృత్ నామ ఉగాది పురస్కరిం చుకుని బుధవారం ఆలయాలన్నీ భక్తులతో కిటకిట లాడాయి. మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన వాడపల్లి, ర్యాలి తదితర ఆలయాల దర్శనానికి భక్తులు పోటెత్తారు. షడ్రుచులతో తయారు చేసిన ఉగాది పచ్చడిని ఆలయాల్లో భక్తులకు పంచారు. ఆల యాల్లో పంచాంగ పఠనం చేశారు. కార్యక్రమాలు ఈవో ముదునూరి సత్యనారాయణరాజు, చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు ఆధ్వర్యాన నిర్వహించారు.

ప్రజల నుంచి విశేష ఆదరణ



రాష్ట్ర మంత్రి విశ్వరూప్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు దంపతులు

మామిడికుదురు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తోందని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎమ్మెల్యే కొం డేటి చిట్టిబాబు పేర్కొన్నారు. నగరంలో ఎమ్మెల్యే చిట్టిబాబు స్వగృహానికి బుధవారం వచ్చిన మంత్రి విశ్వరూప్‌కు ఎమ్మెల్యే చిట్టిబాబు, లక్ష్మి దంపతులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. విశ్వరూప్, ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ గతం లో ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగని విధంగా అన్ని వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న లక్ష్యం తో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయ న్నారు. రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టించి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు చెల్లుబోయిన శ్రీనివాస్, కటకంశెట్టి ఆదిత్య కుమార్, కొండేటి వికాస్‌బాబు, కొండేటి లెనిన్‌బాబు, యూవీవీ సత్యనారాయణ, వర్ధినేని రాము పాల్గొన్నారు.

గ్రామాలలో పంచాంగ పఠనాలు



రావులపాలెం సీఆర్‌సీలో పంచాంగ పఠనం చేస్తున్న శివకోటి శంకరశర్మ

రావులపాలెం: షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది వేడు కలను రావులపాలెం మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. యుగం ప్రారం భమైన రోజు ఉగాది కావడంతో పలు గ్రామాల్లో పం చాంగ పఠనం, గ్రామ దేవత ఊరేగింపు కార్యక్ర మాలు నిర్వహించారు. తీపి, వగరు, పులుపు, చేదు, కారం, లవణంలతో కూడిన ఉగాది పచ్చడిని గృ హిణులు తయారు చేసి పిల్లా పాపలకు పంచడంతో పాటు అందరికీ శుభం జరగాలని కోరుతూ బంధుమి త్రులకు పంచారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది సందర్భంగా మండలంలోని వివిధ ఆలయాల్లో పంచాంగ పఠనం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రావులపా లెంలోని వేంకటేశ్వరస్వామి, సీతారామచంద్రస్వామి, షిరిడీ సాయిబాబా ఆలయాల్లో స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ఆవర ణలో మధుర వాచస్పతి వెలివెల జ్వాల సుబ్రహ్మణ్య శర్మ వేద పఠనం నిర్వహించగా వేదపండితులతో వేదస్వస్తి కార్యక్రమం నిర్వహించారు.

సీఆర్‌సీలో పంచాంగ పఠనం

స్వచ్ఛంద సేవా సంస్థ కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్(సీఆర్‌సీ)లో గోపాలపురం వాస్తవ్యుడు శివకోటి శంకరశర్మ సిద్ధాంతితో పంచాంగ పఠనం, విశాఖపట ్నంకు చెందిన మావళ్ళపల్లి మాధవ శర్మకు వేద పం డిత సత్కారం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

అంబాజీపేటలో..

అంబాజీపేట: శోభకృత్ నామ సంవత్సరమంతా ఎం తో శోభాయమానంగా ఉంటుందని రావులపాలెంకు చెందిన శ్రీ భవిష్యవాణి జ్యోతిష్యాలయ వ్యవస్థాప కులు ముష్టి సూర్యనారాయణమూర్తి సిద్ధాంతి అన్నారు. అంబాజీపేట బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పెద్దవీధిలో వేంచేసిన వీణా శ్యామలాం బ చంద్రశేఖర స్వామి ఆలయ ప్రాంగనంలో బుధ వారం శోభకృత్ నామ సంవత్సర పంచాంగ శ్రావణం జరిగింది. సూర్యనారాయమూర్తి నిర్వహిం చిన పంచాంగ శ్రావణం ఆద్యంత అందరిని ఆకట్టు కుంది. ఈ ఏడాది అంతా అన్ని వర్గాల ప్రజలకు, అన్ని రంగాల్లోను విజయం చేకూరుతుందని ఆయన ఉద్బోధించారు. తొలుత సంఘం ఆధ్వర్యంలో వసం త పూజ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లూరి దివాకర్, ఎం.రాజే శ్వరశర్మ (బుజ్జి) తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వనువులమ్మ జాతర



అంబాజీపేటలో ఊరేగింపుగా తీసుకువస్తున్న అమ్మవారి పూజఘటాలు

అంబాజీపేట: ఉగాది రోజున ఏటా నిర్వహించే కొర్లపాటివారిపాలెంలో వేంచేసిన వనువులమ్మ వారి జాతర బుధవారం వైభవంగా జరిగింది. ఉదయం మాచవరం ఇటికాలమ్మ, మహాలక్ష్మమ్మ ఆలయం వద్ద నుంచి అమ్మవారి పసిడి కుండలను సుందరంగా అలంకరించిన పూజఘటాలను నెల కొల్పి మేళతాళాలు, బాణసంచా, యువకుల కేరిం తల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఆలయం వద్ద అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి చలివిడి పానకాలు, ముడుపులు, మొక్కులు తీర్చు కున్నారు. గ్రామానికి చెందిన ఆడపడుచులంతా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి పూజాఘటాలు, జాతరలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పురవీధుల్లో ఊరే గించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చారు.

ఘనంగా అమ్మవార్ల జాతరలు

రావులపాలెం: మండలంలోని పలుగ్రామాల్లో ఉగాది పురస్కరించుకుని అమ్మవార్ల జాతరల్లో భాగంగా బుధవారం ఘనంగా గ్రామోత్సవాలు నిర్వహించారు. ఊబలంక కోటసత్తెమ్మ జాతరను మంగళవారం రాత్రి నిర్వహించారు. గ్రామంలో బుట్టబొమ్మలు, విచిత్ర వేషధారణలు, గరగన్న త్యాలు, కోలాటప్రదర్శనలో అమ్మవారికి గ్రామో త్సవం నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. అలాగే కొమరాజులం కలో లంకాలమ్మ, రావులపాడులో ఆదిలక్ష్మమ్మ, పాటమ్మ, ముమ్మిడివరప్పాడులో గరగాలమ్మ గ్రామోత్సవాలు నిర్వహించారు.

ఘనంగా ముసలమ్మ తల్లి తీర్థం



రాజులపాలెంలో వేంచేసిన ముసలమ్మ తల్లి

పి.గన్నవరం: రాజుల పాలెం గ్రామంలో వేం చేసిన ముసలమ్మ తల్లి తీర్థం బుధవారం వైభ వంగా జరిగింది. వివిధ గ్రామాలకు చెం దిన భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. గ్రామస్తులు నైవేద్యాలు సమర్పిం చారు. భక్తుల సౌక ర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

సీఆర్‌సీ చలివేంద్రం ప్రారంభం



రావులపాలెంలో సీఆర్‌సీ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, సినీనటులు గౌతంరాజ్, కోట శంకరరావు తదితరులు

రావులపాలెం: జాతీయ రహదారి చెంత పోలీస్‌స్టేషన్ సమీపాన సీఆర్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథులుగా సినీ ఆర్టిస్టులు కోట శంకర రావు, గౌతంరాజులు హాజరయ్యారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ సామాజిక సేవ దృక్పథంతో సీఆర్‌సీ 23 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న చలివేంద్రం ద్వారా ఎందరో బాటసారుల దాహార్తి తీరుతుంద న్నారు. ప్రతిరోజు ఒకరు వంతున సీఆర్‌సీ సభ్యులు మజ్జిగ చలివేంద్రం నిర్వహణకు ముందుకు రావడం వారిలో ఉన్న సేవా దృక్పథాన్ని ఆయన అభినందిం చారు. కార్యక్రమంలో సీఆర్‌సీ అధ్యక్షుడు తాడి నాగమోహన్‌రెడ్డి, సీఆర్‌సీ సెక్రటరీ కర్రి అశోక్‌రెడ్డి, సేవా విభాగం డైరెక్టర్ కె.సూర్య, ఉపాధ్యక్షుడు చిన్నం తేజారెడ్డి, పరిషత్ పర్యవేక్షణ డైరెక్టర్ వెలగల సతీష్‌రెడ్డి, డైరెక్టర్లు మల్లిడి ఆంజనేయరెడ్డి, సీహెచ్ గోపాలకృష్ణ, నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి, చిర్ల కనికిరెడ్డి, కొవ్వూరి నరేష్‌కుమార్ రెడ్డి, తదితరులుపాల్గొన్నారు.

అనారోగ్యంతో వీఆర్‌ఏ మృతి

పి.గన్నవరం: మానేపల్లి గ్రామంలో వీఆర్‌ఏగా పనిచేస్తున్న ఎండీ గయాజుద్దీన్ (60) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. గతంలో ఆయన మానేపల్లిలో గ్రామ రెవెన్యూ సహాయకుడిగా 35 ఏళ్ల పాటు సేవలు అందించారు. ఆయన మృతికి తహసీల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్, గ్రామ రెవెన్యూ అధికారి డి.పద్మావతి, శివరామకృష్ణ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

పి.గన్నవరం: రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం వేలాది కోట్లు ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. పి.గన్నవరం మెయిన్‌రోడ్డు నుంచి శివాల యం వరకూ రూ.12.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు బుధవారం చిట్టిబాబు భూమి పూజ చేశారు. మండల అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు, సర్పంచ్ బి.నాగమణి, ఎంపీటీసీ పి.వెంకటలక్ష్మి, సొసైటీ చైర్మన్ వై.ఆనంద్, నాయకులు ఏవీ సాయిరామ్, దాసరి కాశీ, నాగాబత్తుల యువరాజు, కొక్కిరి రవి కుమార్, కర్రి బాబూరావు, తాటికాయల మధు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమికి పందిరిరాట ముహూర్తం

పి.గన్నవరం: స్థానిక మూడు రోడ్ల సెంటర్లో శ్రీసీతారామ వర్తక సంఘం ఆధ్వర్యం లో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాల పందిరి రాటకు బుధవారం ముహూర్తం చేశారు. కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు తెలగారెడ్డి అగ్ని సుబ్బారావు, ఉపాధ్యక్షుడు దొమ్మేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరునికి పుష్పాలంకరణ



ఆకట్టుకున్న వినాయకుని ఆకృతి పుష్పాలతో విశేషాలంకరణ

అయినవిల్లి: ఉగాది పర్వదినం సందర్భంగా అయినవిల్లి విఘ్నేశ్వరుని ఆలయం భక్తులతో కిక్కి రిసింది. స్వామికి ఆలయ ప్రధానార్చకుడు వినా యకరావు ఆధ్వర్యంలో విశేష పూజలు జరిపారు. ఆలయాన్ని కొబ్బరి కాయలు, వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వినాయకుని ఆకృతిలో ఏర్పాటు చేసి విశేషాలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఆలయ చైర్మన్ సంబూరి వెంకటరమ ణరాజు పర్యవేక్షణలో భీమవరానికి చెందిన శేతు మాధవ లక్ష్మీనరసింహశాస్త్రి ఆధ్వర్యంలో పంచాం గ పఠనం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

అలరించిన ‘చేతన’ం

ఏకధాటిగా ఏడేళ్ల బాలిక భగవద్గీత పఠనం



చేతనను సత్కరిస్తున్న చైర్మన్ రామకృష్ణ, ఏసీ నాగవరప్రసాద్

మామిడికుదురు: పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన ఏడేళ్ల బొలిశెట్టి చేతన భగవద్గీత పఠనంతో భక్తులను తన్మ యత్వంలో ముంచెత్తింది. అప్పనపల్లి శ్రీబాలబాలాజీ స్వామివారి ఆలయ ప్రాంగణంలో శోభకృత నామ సం వత్సరం ఉగాదిని పురస్కరించుకుని బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రెండో తరగతి చదువుతున్న చేతన భగ వద్గీతలోని 18 అధ్యాయాలను ఏకధాటిగా పఠనం చేసి అబ్బుర పర్చింది. ఆమె ఆలపించిన శ్లోకాలు భక్తులను ఆనం ద పరవశుల్ని చేశాయి. ఆమె ప్రతిభకు మెచ్చిన ఆలయ ఈఓ ఎంకేటీ నాగవరప్రసాద్, ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, పాలక వర్గ సభ్యులు పుష్ప గుచ్ఛాలు, స్వామి వారి చిత్రపటం అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సంద ర్భంగా చేతన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పలు పుణ్యక్షేత్రాల్లో తాను భగవద్గీత పారాయణ చేశానని చెప్పింది. దీంతో పాటు సౌందర్యలహరిలోని 100 శ్లోకాలను ఔపోశన పట్టానంది. తండ్రి కృష్ణదేవరాయలు, తల్లి దేవి సహచర్యంలో రెండేళ్ల నుంచి భగవద్గీత పారాయణపై సాధన చేశానని చెప్పింది. ఐఏఎస్ కావాలన్న తన లక్ష్యమని ఆమె పేర్కొంది. చేతనను పలువురు అభినందించారు.